https://epaper.agranetha.com

RNI NO : TELTEL/2015/66279

# అగ్రనేత

తెలుగు దినపత్రిక

Telugu Daily

ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ ఎడిటర్ : ఉప్పగల్ల సంతోష్ కుమార్ సంపుటి : 09 సంచిక : 179 జీలు : 4 వెల: రూ : 2 శుక్రవారం , 6 సెప్టెంబర్ 2024



## భారత్‌లో పెట్టుబడులే లక్ష్యం..

# ప్రధాని మోదీతో సింగపూర్ వ్యాపారవేత్తల భేటీ




**అగ్రనేత** న్యూస్: ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రెండు రోజుల సింగపూర్ పర్యటనలో ఉన్నారు. బుధవారం సింగపూర్ చేరుకున్న ఆయనకు అఖండ స్వాగతం లభించగా, గురువారం సింగపూర్ పార్లమెంట్‌లో కూడా ఘనస్వాగతం లభించింది. అంతకుముందు ప్రధాని మోదీ బ్రూనైలో పర్యటించారు. ఇక, రెండో రోజు సింగపూర్ ప్రధాని లారెన్స్ వాంగ్‌తో ప్రధాని మోదీ ప్రతినిధుల స్థాయి చర్చలు జరిపారు. ఈ సందర్భంగా విదేశాంగ మంత్రి జైశంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, ఇతర ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు. ఆ తర్వాత సింగపూర్ పార్లమెంట్‌కు చేరుకున్న ప్రధాని మోదీ అక్కడ సింగపూర్ ప్రధాని లారెన్స్ వాంగ్, ఇతర ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ సమయంలో, సెమీకండక్టర్లకు సంబంధించిన ప్రధాన ఒప్పందంతో సహా రెండు దేశాల మధ్య అనేక ముఖ్యమైన ఒప్పందాలు జరిగాయి. డిజిటల్ టెక్నాలజీ, హెల్త్, ఎడ్యుకేషన్, స్కిల్ డెవలప్‌మెంట్ రంగాల్లో భారత్, సింగపూర్ మధ్య ఒప్పందాలు కూడా కుదిరాయి. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడుతూ, లారెన్స్ వాంగ్ నాయకత్వంలో సింగపూర్ మరింత వేగంగా పురోగమిస్తుందని కొనియాడారు. సింగపూర్ ఒక దేశం మాత్రమే కాదు, అభివృద్ధి చెందుతున్న ప్రతి దేశానికి సింగపూర్ స్ఫూర్తి. భారతదేశంలో కూడా అనేక సింగపూర్‌లను సృష్టించాలనుకుంటున్నామన్నారు ప్రధాని మోదీ. ఈ దిశలో రెండు దేశాలు కలిసి పని చేస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు. భారతదేశం-సింగపూర్ ద్వైపాక్షిక సంబంధాల 60వ వార్షికోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ ఈ పర్యటన జరుగుతోంది, ఇది రెండు దేశాల మధ్య వాణిజ్యం, పెట్టుబడులను మరింత బలోపేతం చేయడానికి ఉద్దేశించింది. ఈ పర్యటనలో ప్రధాని మోదీ సింగపూర్‌లోని వ్యాపారవేత్తలు, పెద్ద కంపెనీల సీఈవోలతో సమావేశమయ్యారు. దక్షిణ చైనా సముద్రం, మయన్మార్ వంటి ప్రాంతీయ అంశాలపై చర్చించారు. సింగపూర్ %ుూజూాచీ% దేశాలలో భారతదేశం అతిపెద్ద వాణిజ్య భాగస్వామి. ప్రపంచంలో భారతదేశం ఆరవ అతిపెద్ద వాణిజ్య భాగస్వామి. సింగపూర్ భారతదేశానికి ఎఫ్‌డిఐకి ప్రధాన వనరుగా ఉంది. సెమీకండక్టర్ రంగంలో 20 సంవత్సరాల కంటే ఎక్కువ అనుభవం ఉంది. భారతదేశంలో పెట్టుబడులు పెట్టేందుకు తమ నిబద్ధతను తెలియజేసేందుకు అనేక ప్రముఖ సింగపూర్ కంపెనీలకు చెందిన టాప్ సీఈవోలు ప్రధాని నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో బ్లాక్‌స్టోన్ సింగపూర్, టెమాసెక్ హోల్డింగ్స్, సెంబ్‌కార్ప్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, క్యాపిటా ల్యాండ్ ఇన్వెస్ట్‌మెంట్, %ుు% టెలిమీడియా గ్లోబల్ డేటా సెంటర్స్, సింగపూర్ ఎయిర్‌లైన్స్ మరియు ఇతర ప్రముఖ కంపెనీలకు చెందిన నాయకులు ఉన్నారు. చర్చల సందర్భంగా, తమ ఆర్థిక సహకారాన్ని పెంపొందించడానికి, భారతదేశంలోని విభిన్న రంగాలలో పెట్టుబడులు పెట్టడానికి తమ నిబద్ధతను స్పష్టం చేశారు. ప్రముఖ పెట్టుబడి గమ్యస్థానంగా భారతదేశంను ఎంచుకుంటున్నట్లు అయా సంస్థల ప్రతినిధులు తెలిపారు. ద్వైపాక్షిక వాణిజ్యం, ఆర్థిక వృద్ధిని పెంచడానికి చేపట్టిన వ్యూహాత్మక కార్యక్రమాలపై చర్చించారు.

## బంగాళాఖాతంలో అల్పపీడనం.

# తెలంగాణలో ఐదురోజులు భారీ వానలు



**అగ్రనేత** న్యూస్: తెలంగాణలో రాబోయే ఐదురోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. నిన్నటి ఉపరితల ఆవర్తనం ప్రభావంతో ఇవాళ వాయువ్య బంగాళాఖాతం, ఉత్తరాంధ్ర - దక్షిణ ఒడిశా తీర ప్రాంతాల్లో అల్పపీడనం ఏర్పడిందని అమరావతి వాతావరణ కేంద్రం పేర్కొంది. దానికి అనుబంధంగా ఉపరితల ఆవర్తనం సగటు సముద్రమట్టానికి 7.6 కిలోమీటర్ల ఎత్తులో ఉందని.. ఎత్తుకు వెళ్లే కొలది నైరుతిదిశగా వంగి ఉందని.. రాబోయే రెండురోజుల్లో ఉత్తర దిశగా వైపు కదులుతుందని తెలిపింది. ఇక రుతుపవన ద్రోణి సూరత్‌గఢ్, రోహ్‌తక్, ఒరై, మండ్లా మీదుగా వాయువ్య బంగాళాఖాతం, ఉత్తరాంధ్ర-దక్షిణ ఒడిశా తీరంలోని అల్పపీడన కేంద్రం నుంచి ప్రయాణిస్తూ ఆగ్నేయ దిశగా తూర్పు మధ్య బంగాళాఖాతం వరకు విస్తరించి ఉందని తెలిపింది. తెలంగాణలో గురువారం నుంచి ఈనెల 9 వరకు భారీ వర్షాలు కొనసాగుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. గురువారం ఆసిఫాబాద్, మంచిర్యాల, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. శుక్రవారం ఆదిలాబాద్, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని చెప్పింది. ఆసిఫాబాద్, నిర్మల్,నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, హైదరాబాద్, భువనగిరి, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. అలాగే, ఈ నెల 9 వరకు పలు జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు పడుతాయని హెచ్చరించింది.

## అగర్వాల్ ఫౌండ్రీస్ ఆధ్వర్యంలో కోనాయిపల్లి గ్రామంలో మట్టి విగ్రహాల పంపిణీ.

పర్యావరణ రక్షణ ధ్యేయంగా మట్టి విగ్రహాల పంపిణీ మనోహరబాద్ **అగ్రనేత** న్యూస్ ప్రతినిధి నవీన్ : పర్యావరణాన్ని రక్షిద్దాం మట్టి విగ్రహాలని ఏర్పాటు చేద్దాం అనే సంకల్పంతో అగర్వాల్ పౌండ్రీస్ ప్రైవేట్



లిమిటెడ్ కంపెనీ వారు గురువారం రోజున కొనయిపల్లి (పిటి) గ్రామంలో మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేస్తూ అగర్వాల్ కంపెనీ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. పర్యావరణాన్ని రక్షిద్దాం మట్టి వినాయకులను పూజిద్దాం అనే సంకల్పంతో సుమారు మనోహరాబాద్ మండలంలోని పలు గ్రామాలలో మట్టి విగ్రహాలను తయారు చేయించి మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు ఈ సంవత్సరం కూడా ప్రజలు మట్టి విగ్రహాన్ని పూజించి పర్యావరణాన్ని రక్షించాలని అగర్వాల్ ఫౌండ్రిస్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ప్రతినిధులు అగర్వాల్ భాష, వేణు పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, స్పెషల్ ఆఫీసర్, పంచాయతీ సెక్రెటరీ, గ్రామ యువకులు మోత్కు నర్సింలు, తిరుపతి , సందీప్, విజయ్ , శ్రీనివాస్, అంగన్వాడీ టీచర్ సురేఖ , తుము గీత , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# తప్పిన రైలు ప్రమాదం..





అమరావతి,**అగ్రనేత** న్యూస్ : ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ) కి త్రుటిలో రైలు ప్రమాదం తప్పింది. భారీ వర్షాలతో విజయవాడ నగరంలోని పలు ప్రాంతాలు నీట మునగడంతో ఆ ప్రాంతాల్లో సీఎం పర్యటిస్తున్నారు. బాధితులను పరామర్శించడానికి గత ఐదురోజులుగా విస్తృతంగా పర్యటన కొనసాగిస్తున్నారు. దీంట్లో భాగంగా గురువారం విజయవాడలోని మధురానగర్ రైల్వేట్రాక్ కింద ఉన్న వాగును పరిశీలించేందుకు నడిచివెళ్తుండగా ఒక్కసారిగా అటువైపు నుంచి రైలు వచ్చింది. దీంతో ట్రాక్ పక్కనే చంద్రబాబు, అధికారులు, భద్రత సిబ్బంది నిలబడిపోయారు. రైలు వెళ్లిపోయిన తరువాత అంతా ఊపిరిపీల్చుకున్నారు. అనంతరం చంద్రబాబు తన పర్యటనను కొనసాగించారు.

# అన్నదాతకు ఆరంభంలోని ఎదురుదెబ్బ

సంగారెడ్డి **అగ్రనేత** న్యూస్ ప్రతినిధి: గత నాలుగు రోజులుగా భారీ వర్షాలు కురవడం మూలంగా ఆరుగాలం శ్రమించి పండించిన పంట భారీ వర్షాలకు అతలాకుతలమైంది. సాగు చేసినా కొద్దిరోజులకి అనుకోని రీతిలో వచ్చిన అకాల వర్షాల వల్ల అన్నదాతకు కోలుకోలేని దెబ్బ తీసింది. ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు గురువారం విజ్ఞప్తి చేస్తున్నారు 17 మండలాల్లో సాధారణ కంటే ఎక్కువగా వర్షపాతం నమోదు కాగా, మిగతా మండలాల్లో సాధారణ వర్షపాతం నమోదయింది భారీ వర్షాలకు సంగారెడ్డి జిల్లాలో ఉన్న చెరువులు కుంటల్లోకి పెద్ద ఎత్తున నీళ్లు చేరాయి. ఇలాంటి అప్పుడు రైతులు మోకాలు వికసించి పోయాయి. మక్కని కాకుండా జొన్న కంది వరిచేలు పెసరి మినుము పంటలన్నీ దెబ్బతినడంతో రైతులతో ఆందోళన ఎదురవుతుంది. ఎందుకంటే చేతికంచిన పంటలు దెబ్బ తినడంతో రైతులు దెబ్బ మీద దెబ్బ పడడంతో అప్పులను ఎలా తీర్చుకోవాలనే దీనస్థితిలో ఉన్నారు. ప్రభుత్వం కష్టాల్లో ఉన్నటువంటి రైతులకు ఆదుకోవాలని వారు తెలియజేస్తున్నారు. జిల్లా వ్యవసాయ అధికారులు ప్రతి విలేజ్లో తిరిగి నష్టపోయిన పంటలకు నష్టపరిగా అందించేలా చూడాలని వారు తెలిపారు.



# నిమజ్జనం ఏర్పాట్ల కోసం చెరువులను పరిశీలించిన మేయర్ విజయలక్ష్మి, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





కాప్రా, సెప్టెంబర్ 5 (అగ్రనేత న్యూస్ ): వినాయక చవితి నిమర్జన ఏర్పాట్ల కోసం కాప్రా, చర్లపల్లి చెరువులను పరిశీలించిన జిహెచ్ఎంసి మేయర్ గద్వాల విజయ లక్ష్మి డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారు, ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ పాటిల్ లు గురువారం ఉదయం పరిశీలించారు.కాప్రా చెరువులను పరిశీలించి వినాయక నిమర్జనానికి ఎలాంటి చర్యలు తీసుకోవాలని చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అధికారులను అప్రమత్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ వినాయక చవితి వేడుకలకు అన్ని ఏర్పాటు పూర్తి చేశామని ప్రశాంత వాతావరణంలో పండుగ జరుపుకోవాలని ఆయన తెలిపారు.చెరువుల వద్ద జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాప్రా డిప్యూటీ కమిషనర్ జగన్ , ఏసిపి, సీఐ , కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు డివిజన్ మాజీ అధ్యక్షులు మాజీ ప్రధాన కార్యదర్శిలు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గణేష్ ఉత్సవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక ప్రతిమలను పంపిణీ చేసిన కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు





రామంతాపూర్, సెప్టెంబర్ 5( అగ్రనేత ) రామంతపూర్ డివిజన్ వార్డు కార్యాలయంలో రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు చేతులమీదుగా వినాయక ఉత్సవాలను పురస్కరించుకొని వినాయక పండుగ సందర్భంగా మట్టి వినాయకుల ప్రతిమలను పంపిణీ చేశారు, ఈ సందర్భంగా కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు మాట్లాడుతూ ప్రజలు మట్టి వినాయక ప్రతిమలనే పూజించాలని విజ్ఞప్తి చేశారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ పాటుపడేందుకు తమ నివాసాల్లో మట్టి వినాయకులనే ప్రతిష్ఠించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రామంతపూర్ డివిజన్ ప్రధాన కార్యదర్శులు సంకూరి కుమారస్వామి, ఉలుగొండ నారాయణదాసు, కందకట్ల దయానంద రెడ్డి, వేముల తిరుపతయ్య, సువర్ణసిండే, మరియు ఇతర కాలనీవాసులు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# చిల్కానగర్ డివిజన్ లో పర్యటించిన జిహెచ్ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి





చిలుకానగర్, సెప్టెంబర్ 5 ( అగ్రనేత ):హైదరాబాద్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి , ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి, చిలుకా నగర్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ తో కలిసి చిలుకా నగర్ డివిజన్ లోని చిల్కానగర్ ప్రధాన రహదారి లో పర్యటించారు. కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి కి చిల్కానగర్ చౌరస్తా నుండి కావేరి నగర్ కల్వర్టు వరకు సీవరేజ్ పైప్ లైన్ బాగా పాడైపోయిందని తరచూ సీవరేజ్ ఓవర్ ఫ్లో అవుతుందని, పాత చెరువులకు, ఆదివారం కూరగాయల మార్కెట్ సమయాల్లో కూడా సీవరేజ్ వల్ల చాలా ఇబ్బంది జరుగుతుందని, అదేవిధంగా సిసి రోడ్డు కూడా బాగా పాడైపోయిందని సిఆర్ఎంపీలో ఎన్నోసార్లు దరఖాస్తు పెట్టుకున్న రోడ్డు మంజూరు కాలేదని , వెంటనే ఎస్ ఎన్ డి పి పథకం కింద చిల్కానగర్ చౌరస్తా నుండి కావేరి నగర్ కల్వర్టు వరకు ట్రంక్ లైన్ ఏర్పాటు చేయాలని, అదేవిధంగా దానిపైన సిసి రోడ్ కు కూడా నిధులు కేటాయించాల్సిందిగా అభ్యర్థన చేస్తూ వారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. సానుకూలంగా స్పందించిన మేయర్ గద్వాల్ విజయలక్ష్మి వెంటనే జోనల్ కమిషనర్ కి ప్రతిపాదనలు తయారు చేయాల్సిందిగా ఆదేశాలు ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో



టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఎదుల కొండల్ రెడ్డి, కోకొండ జగన్, ముద్దం శ్రీనివాస్, రవీందర్ రెడ్డి, పిట్టల నరేష్, చేర్యాల శ్రీనివాస్ ,మాస శేఖర్, బాణాల నారాయణరెడ్డి, రామాంజనేయులు,రవీందర్ గౌడ్,ఎండి షఫీ, ఎండి గౌస్, ఎండి హనీఫ్ , బాలకృష్ణ, మహమూద్, సుందర్, యాదగిరి, పోచయ్య, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే తో కలిసి పంపిణీ చేసిన కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు



రామంతాపూర్, సెప్టెంబర్ 5( అగ్రనేత ): కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, చెక్కులను గురువారం మల్లాపూర్ విఎన్ఆర్ గార్డెన్ లో నిర్వహించిన కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి బండారు శ్రీవాణి వెంకటరావు సమక్షంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు మాట్లాడుతూ రామంతపూర్ డివిజన్ కు 135 కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, చెక్కులు మంజూరైనట్లు రామంతపూర్ డివిజన్ కి అత్యధికంగా రావడం సంతోషిదాయకంగా ఉందన్నారు.

# ప్రజా సంక్షేమం, అభివృద్ధినే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం:ఉప్పల్ కార్పొరేటర్ రజితాపరమేశ్వర్‌రెడ్డి





ఉప్పల్, సెప్టెంబర్ 5( అగ్రనేత ): ప్రజా పాలనలో ప్రజా సంక్షేమం, అభివృద్ధినే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితాపరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆడ బిడ్డల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్టుగా తెలిపారు. గురువారం ఉప్పల్ నియోజకవర్గంలోని వీఎన్ఆర్ గార్డెన్స్‌లో 82 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ జరిగింది. కార్యక్రమంలో రజితాపరమేశ్వర్‌రెడ్డి మాట్లాడారు.రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసేందుకు సీఎం రేవంత్‌రెడ్డి గారు పని చేస్తున్నారని ఈ సందర్భంగా రజితాపరమేశ్వర్‌రెడ్డి తెలిపారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు అనేక రకాల సంక్షేమ పథకాలలో పెద్ద పీట వేస్తున్నట్టుగా చెప్పారు. పొదుపు సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాలతో పాటు ఇతర ఉపాధి అవకాశాలను కల్పిస్తూ మహిళా సాధికారత కోసం కృషి చేస్తున్నారని గుర్తు చేశారు.

# గణేష్ ఉత్సవాలకు భారీగా ఏర్పాట్లు చేయండి



**-అధికారులను ఆదేశించిన మేయర్ విజయలక్ష్మి ,కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి**

**ఉప్పల్, సెప్టెంబర్ 5( అగ్రనేత ):** గణేష్ ఉత్సవాలకు భారీగా ఏర్పాట్లను చేయాలని మేయర్ విజయలక్ష్మి గారు అధికారులను ఆదేశించారు.ఉప్పల్ లోని నల్ల చెరువు సమీపంలోని గణేష్ నిమజ్జన కొలనును గురువారం మేయర్ విజయలక్ష్మి ,డిప్యూటీ మేయర్ శ్రీలత కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి, మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించారు. భక్తులకు ఉత్సవాల, నిమజ్జన సమయంలో ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండేలా ఏర్పాట్లను చేయాలని ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ,డిప్యూటీ కమీషనర్ ఆంజనేయులు ,ఈఈ నాగేందర్ ,బాకారం లక్ష్మణ్ ,తుమ్మల దేవి రెడ్డి,ఈగ ఆంజనేయులు ,సల్ల ప్రభాకర్ రెడ్డి ,వెంకటేష్ గుప్తా ,రత్నం ,తుమ్మల రాజేందర్ రెడ్డి , ,పాలడుగు లక్ష్మణ్ ,సుంకు శేఖర్ రెడ్డి ,బాకారం అరుణ్ ,సీ డి వెంకట్ ,ఆల్వాల్ భాస్కర్ ,నవీన్ యాదవ్ ,సందీప్ ,భాస్కర్ ,మంద మురళి కృష రెడ్డి ,గౌరిగ




మహేష్ ,వెంకట్ రెడ్డి ,చేటపు రాం రెడ్డి ,ఆఫ్జల్ ,కంచెమీద సీను



,బూత్కూరి రాజు ,సురేష్ యాదవ్ ,బోడిగా మల్లేష్ ,శ్రీనివాస్ ,హనుమంత్ ,మహంకాళి రాజు ,కావాలి రాం ,రంగుల శేకర్ ,అన్వర్ ,కాజా మౌలానా మౌలానా ,నాగూర్ బాషా ,అమర్ ,సత్యం ,పీరంభి ,తెల్కల రాజ్ రెడ్డి పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





మల్లాపూర్, సెప్టెంబర్ 5( అగ్రనేత ): మల్లాపూర్ విఎన్ఆర్ గార్డెన్స్ లో ఉప్పల్ మండలానికి చెందిన 443 మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ పథకం చెక్ లను గురువారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కల్యాణలక్ష్మి మరియు షాదిముబారక్ పథకం పేదింటి ఆడపడుచుల పెళ్ళిళ్ళకి ఎంతో ఉపయోగపడుతున్నాయని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన విధంగా తులం బంగారం కూడా ఇవ్వాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మార్వో వాణి రెడ్డి, డిప్యూటీ ఎమ్మార్వో సునీల్, కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్, కార్పొరేటర్లు శాంతి సాయి జన్ శేఖర్, పన్నాల దేవేందర్ రెడ్డి, ప్రభుదాస్ , కక్కిరేణి చేతన హరీష్ రావు , బండారు శ్రీవాణి వెంకట్ రావు, ,రజిత పరమేశ్వర్ రెడ్డి,మరియు లబ్దిదారులు, స్థానిక నాయకులు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# ఘనంగా సిద్దార్థ కాన్వెంట్ హైస్కూల్లో టీచర్స్ డే వేడుకలు

అగ్రనేత రిపోర్టర్ మల్కాజ్గిరి :మేడ్చల్ జిల్లా మల్కాజ్గిరి సిద్దార్థ హై స్కూల్లో విద్యార్థిని విద్యార్థులు సర్వే పల్లి రాధాకృష్ణ ను ఆదర్శనంగా తీసుకొని బావిభారత పౌరులుగా ఎదగాలని ప్రధానోపాధ్యాయులు జి.విఘ్నేశ్ అన్నారు. మల్కాజిగిరి లోని సిద్దార్థ కాన్వెంట్ హైస్కూల్లో సర్వే పల్లి రాధాకృష్ణ జన్మదిన సందర్భంగా ఉపాధ్యాయదినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. నేటి బావిభారత పౌరులను తీర్చిదిద్దే ది ఉపాధ్యాయులే ఆని విఘ్నేశ్ విద్యార్థులకు తెలియజేశారు. సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర గురించి విద్యార్థిని విధ్యార్థులకు వివరించారు. విద్యార్థులు ఉపాధ్యాయులు గా నటించడం,పాటలు పడటం,వారు చేసిన సాంస్కృతిక నృత్యాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు అధిక



సంఖ్యలో పాల్గొన్నరు

# డీఈవో సుశీందర్రావు చేతుల మీదుగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డు తీసుకున్న నారాయణ సార్



శంకర్పల్లి అగ్రనేత న్యూస్: రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి మండలం లోని కొండకల్ గ్రామంలో ఉపాధ్యాయునిగా పలు సేవా కార్యక్రమాలు చేస్తూ ఉపాధ్యాయ బదిలీలలో కొండకల్ గ్రామం నుండి కొందుర్గు మండలం రేగడి చిలకామర్రి పాఠశాల కు బదిలీపై వెళ్లిన నారాయణ సార్ రంగారెడ్డి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డు తీసుకున్నారు. ఈ సందర్భంగా డిఇఓ సుసింధర్ రావు రంగారెడ్డి జిల్లా కార్యాలయం లో నారాయణ సార్ ని ఘనంగా సన్మానించి ఉత్తమ ఉపాధ్యాయ శీలుడు బహుకరించారు విద్యారంగంలో నారాయణ సార్ ఉపాధ్యాయునిగా రిసోర్స్ పర్సన్ గా విద్యార్థులను నవోదయకు పంపించడం మొక్కలు నాటించడం ఆయన చేసిన కృషికి గుర్తుగా ఈ అవార్డు ఇవ్వడం జరుగుతుందని అన్నారు

# కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్




నాచారం, సెప్టెంబర్ 5( అగ్రనేత ): నాచారం డివిజన్ కు చెందిన 50 మంది లబ్ధిదారులకు గురువారం మల్లాపూర్ లోని వివిఎస్ఆర్ ఫంక్షన్ హాల్ లో ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ చేతుల మీదుగా లబ్ధిదారులకు చెక్కులను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలలో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులకు గత ప్రభుత్వం ఇచ్చిన ఒక లక్ష 116 రూపాయలతో పాటు తులం బంగారం కూడా ఇస్తామని హామీ ఇచ్చారని,ఇచ్చిన హామీ ప్రకారం లబ్ధిదారులకు తులం బంగారం కూడా ఇస్తే పేదింటి ఆడపిల్లలకు ఎంతో లాభం చేసినట్లు ఉంటుందని ఇకనైనా రాబోయే లబ్ధిదారులకు తులం బంగారం కూడా అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ మండల తహసిల్దార్ వాణి రెడ్డి మరియు గ్రేటర్ బారాస నాయకులు సాయి జన్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు

# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేసిన కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్




హబ్సిగూడ, సెప్టెంబర్ 5( అగ్రనేత ): హబ్సిగూడ డివిజన్ కు చెందిన 10 మంది లబ్ధిదారులకు గురువారం మల్లాపూర్ లోని వివిఎస్ఆర్ ఫంక్షన్ హాల్ లో ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, తో కలిసి హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ చేతుల మీదుగా లబ్ధిదారులకు చెక్కులను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలలో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులకు గత ప్రభుత్వం ఇచ్చిన ఒక లక్ష 116 రూపాయలతో పాటు తులం బంగారం కూడా ఇస్తామని హామీ ఇచ్చారని,ఇచ్చిన హామీ ప్రకారం లబ్ధిదారులకు తులం బంగారం కూడా ఇస్తే పేదింటి ఆడపిల్లలకు ఎంతో లాభం చేసినట్లు ఉంటుందని ఇకనైనా రాబోయే లబ్ధిదారులకు తులం బంగారం కూడా అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ మండల తహసిల్దార్ వాణి రెడ్డి,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ మోర్చా హైదరాబాద్ ఇన్చార్జిగా నకిరేకంటి మొగులయ్య



అగ్రనేత ప్రతినిధి రామన్నపేటలిభారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా హైదరాబాద్ నగర ఇన్చార్జిగా రామన్నపేట పట్టణానికి చెందిన ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్యను నియమిస్తూ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా మొగులయ్య స్థానిక విలేకరులతో మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర అధిష్టానం నాపై నమ్మకం ఉంచి హైదరాబాద్ భాగ్యనగర ఇన్చార్జిగా నియమించడం చాలా ఆనందంగా ఉందని ఆయన తెలిపారు. ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేయడంతో పాటు దళితుల సమస్యలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే ప్రయత్నం చేస్తానని ఆయన సందర్భంగా తెలిపారు. నియామకానికి సహకరించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్రమంత్రి జి కిషన్ రెడ్డికి, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్ కి ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఆయన వెంట స్థానిక బిజెపి నాయకులు తదితరులు ఉన్నారు.

# మండల ఉత్తమ ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం



ఆర్మూర్ సెప్టెంబర్ 05, అగ్రనేత ప్రతినిధి లిక్కి సావన్ కుమార్

ఆర్మూర్ పట్టణంలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఎంపికైన మండల ఉత్తమ ఉపాధ్యాయులకు మండల విద్యాశాఖ తరఫున సన్మానించడం జరిగింది. సన్మాన గ్రహీతలు ఇంకా రెట్టింపు ఉత్సాహంతో పనిచేయాల్సిన బాధ్యత ఉందని ఈ సందర్భంగా సూచించడం జరిగింది కార్యక్రమంలో మండల నోడల్ ఆఫీసర్ వెంకన్న నర్సయ్య, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు, లక్ష్మీ నరసయ్య, శ్రీనివాస్ , హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, రవీందర్, కవిత, చేతనకుమారి, సంఘ బాధ్యులు గంగాధర్ ,విట్టంగోపాల్, సంఘం అశోక్, తుమ్మల లక్ష్మణ్, గజ్జి సాయన్న ,శివప్రసాద్ ,విజయ్ కుమార్, దయాసాగర్, బాలరాజ్, సవడ సంతోష్, పఠాని సురేందర్, ప్రైవేట్ పాఠశాల కరస్పాండెంట్ గోపికృష్ణ, ప్రవీణ్ పవర్, సన్మాన గ్రహీతలు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# ఘనంగా మండలంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

అగ్రనేత ప్రతినిధి రామన్నపేట: మండలం లోని వెల్లంకి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగాయి . పద్మశ్రీ పురస్కార గ్రహీత డాక్టర్ కూరెల్ల విఠలాచార్య ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమమును ప్రారంభించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. లక్ష్మీ హ్యాండ్లూమ్స్ అధినేత తూడి మురళీధర్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించడం జరిగింది. సబ్జెక్టుల వారిగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల నగదు ప్రోత్సాహక బహుమతులను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పద్మశ్రీ పురస్కార గ్రహీత డాక్టర్ కూరెల్ల విఠలాచార్య మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని తెలిపారు. విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఎదిగి మంచి స్థానాలలో స్థిరపడటమే గురువులకు ఇచ్చే నిజమైన గురుదక్షిణ అని తెలిపారు .ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు టి.



సురేందర్ రెడ్డి, ఏ ఏ పి సి చైర్మన్ కూరెల్ల ఉదయరాని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కాంతి హై స్కూల్ లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

ఆర్మూర్ సెప్టెంబర్ 5 అగ్రనేత ప్రతినిధి లిక్కి సావన్ కుమార్: ఆర్మూర్ పట్టణంలోని పెర్కిట్ లో గల కాంతి హై స్కూల్ లో 5 సెప్టెంబర్ 2024 నాడు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదిన సందర్భంగా ఆయన ఫోటోను పూలమాలలతో అలంకరించి ఘన నివాళులు అర్పించి ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులుగా వ్యవహరించి వారి యొక్క ప్రతిభను కనబరిచారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు కాంతి గంగారెడ్డి బహుమతులు అందించారు. తర్వాత ఉపాధ్యాయ బృందం విద్యార్థులు అందరూ కలిసి కరస్పాండెంట్ కాంతి గంగారెడ్డి ని మరియు డైరెక్టర్ శశాంక్ రెడ్డి గారిని సన్మానించారు. ఈ సందర్భంగా కాంతి గంగారెడ్డి మాట్లాడుతూ, గదిలో విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దే ఒక మహోన్నతమైన కార్యాన్ని నిర్వర్తించడంలో ఉపాధ్యాయుల సేవ సమాజంలో ఎంతో ఘననీయమైందని తెలిపారు. అలాగే విద్యార్థులు కూడా విద్యను అర్జించి ఉన్నత శిఖరాలు అధిరోహించడమే గురువులకు ఇచ్చే అసలైన గురుదక్షిణ అనే విద్యార్థులకు సూచించారు. డైరెక్టర్ శశాంక్ మాట్లాడుతూ 1962 సంవత్సరంలో రెండవ రాష్ట్రపతి అయిన సందర్భంగా ఈ సంవత్సరము నుండి అయినా తన పుట్టినరోజును ఇంక జరుపుకోవాలని కోరగా ఆయన తన పుట్టినరోజును ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం గర్వకారణమని అన్న రాధాకృష్ణన్ గారి గొప్పతనాన్ని గురించి



గుర్తుచేసి, అప్పటినుండి ఆయన పుట్టినరోజును ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటున్నామని, ఆయనకు ఘన నివాళులు తెలిపారు ఇందులో భాగంగా ఉపాధ్యాయులందరినీ విద్యార్థులు సన్మానించారు.

# నిజామాబాద్‌లో ప్రభుత్వ బీటెక్ కళాశాల స్థాపన కోసం విజ్ఞప్తి



–తెలంగాణ విద్యార్థి పరిషత్(టీజీవిపి)

ఆర్మూర్ సెప్టెంబర్ 05, అగ్రనేత ప్రతినిధి లిక్కి సావన్ కుమార్ : తెలంగాణ విద్యార్థి పరిషత్ తరఫున ఎస్సీ ఎస్టీ బీసీ మరియు మైనారిటీ సలహాదారు షబ్బీర్ అలీకి తెలంగాణ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో స్థానిక ఆర్%ఌ%బి గెస్ట్ హౌస్ లో కలిసి మెమొరడం ఇవ్వడం జరిగింది. నిజామాబాద్ జిల్లా కేంద్రం కంఠేశ్వర్ ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో బీటెక్ కళాశాలను ఏర్పాటు చేయాలని కోరారు. పాలిటెక్నిక్ కళాశాల మైదానం లో భూమిని కేటాయించి, బీటెక్ కళాశాల స్థాపనకు ప్రభుత్వం ముందడుగు వేయాలని,జిల్లాలో ఇంజనీరింగ్ చదవాలి అనే కోరిక ఉన్న ,బడుగు బలహీనర్గాల విద్యార్థులు అప్పులు చేసి ఆస్తులు అమ్ముకొని లక్షల రూపాయలు వెచ్చించి పట్టణ ప్రాంతాలలో ఉన్న ఇంజనీరింగ్ కళాశాలలో చదువుతున్నారని. గత ప్రభుత్వం కూడా నిజామాబాద్ లో ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేయకుండా ఐటీ హబ్ పేరుతో హంగామా చేసి విద్యార్థులను అగం చేసిందని కావున కాంగ్రెస్ ప్రభుత్వం అయినా బడుగు బలహీనర్గాలకు చెందిన విద్యార్థులకు అనుకూలంగా ఉండేలా స్థానిక పాలిటెక్నిక్ కళాశాలలోని ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చెయ్యాలని విన్నవించారు అదనంగా, మహిళా డిగ్రీ కళాశాల, ఫార్మసీ మరియు వెటర్నరీ కళాశాలల స్థాపనకు కాంగ్రెస్ ప్రభుత్వం పూనుకోవాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా, నిజామాబాద్ జిల్లాలో మహిళా డిగ్రీ కళాశాల స్థాపన కోసం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చారని, ఆ హామీని నెరవేర్చాలని అభ్యర్థించారు. ఇలా ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించాలి అని తెలంగాణ విద్యార్థి పరిషత్ అధ్యక్షుడు బొబ్బిలి కళ్యాణ్ పేర్కొన్నారు. విద్యార్థులకు స్థానికంగా ఉన్నత సాంకేతిక విద్యను అందించడంలో ఈ కళాశాలలు కీలక పాత్ర పోషిస్తాయని, మహిళల విద్యకు ప్రత్యేక ప్రాధాన్యం కల్పించడానికి మహిళా డిగ్రీ కళాశాల అవసరం ఉందని తెలియజేశారు. ఈ మేరకు షబ్బీర్ అలీ టీజీవిపి విజ్ఞప్తిని స్వీకరించి మెమోరాండం ని సీఎం ఆఫీస్కి పంపాలీనీ అధికారులకి ఆదేశించడం జరిగింది ప్రత్యేకంగా సీఎం తో చర్చిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో నగర అధ్యక్షులు అఖిల్ నాయకులు రవి ,వినయ్ ,సాయి ,రాజేష్ తదితరులు పాల్గొన్నారు

# రేపు సర్వసభ్య సమావేశం

## హౌసింగ్ సొసైటీ సభ్యులకు విజ్ఞప్తి

గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో–ఆపరేటీవ్ హౌసింగ్ సొసైటీ సర్వసభ్య సమావేశం రేపు సెప్టెంబర్ 6వ తేదీ ఉదయం 10 గంటలకు చిక్కడపల్లిలోని త్యాగరాయ గానసభ లో జరుగుతుంది. ఇది అత్యవసరమైన కీలక సమావేశం. ఈ సమావేశానికి ఎమ్మెల్సీ ప్రొఫెసర్ ఎం. కోదండరామ్ గారు ముఖ్య అతిథిగా వస్తారు. మంత్రి పొన్నం ప్రభాకర్ గారు కూడా వస్తానని చెప్పారు. కావున సొసైటీ సభ్యులంతా ఎన్ని పనులు ఉన్నా, వాయిదా వేసుకుని ఒక్క పూట ఈ సమావేశానికి తప్పని సరిగా హాజరు కావాలని కోరుతున్నాం.

ఇట్లు,
మామిడి సోమయ్య, అధ్యక్షుడు,
బొల్లం శ్రీనివాస్,కార్యదర్శి,

GHJ MAC Housing society.

General meeting tomorrow

Appeal to All members of GHJ Housing Society

The general meeting of Greater Hyderabad Journalists Mutually Aided Co-operative Housing Society will be held on Tomorrow 6th September at 10 am at Thyagaraya Ganasabha, Chikkadapally. This is an urgent key meeting. MLC Professor M. Kodandaram will be the chief guest for this meeting. Minister Ponnam Prabhakar also said that he will come. Therefore, we request all the members of the society to attend this meeting at once, no matter how many things they have to do.

From,
Mamidi Somaiah, President,
Bollam Srinivas, Secretary,
GHJ MAC Housing society.

# ఉపాధ్యాయదినోత్సవం సందర్భంగా మొక్కలు నాటిన కృపా సేవ చారిటిబుల్ ట్రస్ట్

గూడూరు,సెప్టెంబర్05(అగ్రనేత) : గూడూరు రెండవ పట్టణంలోని ఎగువవీరరెడ్డిపల్లి లోని మునిసిపల్ ప్రాధమిక పాఠశాల నందు ఉ



పద్యాయదినోత్సవం సందర్భంగా కృపా సేవ చారిటిబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ అధ్యక్షులు కటకం శ్రీనివాసులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.నరసింహారావు చేతులమీదుగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈసందర్భంగా అధ్యాపకులు ఉపాధ్యాయ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో ట్రస్ట్ సెక్రెటరీ పిరిమిటి చెంచయ్య, ట్రెజరర్ ధోనుపత్తి ధమోదరరావు, సలహాదారు అత్తిమంజరి గోపాల్, ఎస్ కె రఫీ,చావల సురేంద్ర బాబు, పి ఎన్ ఎం నరసింహులు, పాఠశాల విద్యార్థి, విద్యార్థునులు తదితరులు పాల్గొన్నారు.

# పైప్ లైన్ పనులను పరిశీలించిన కార్పొరేటర్ ప్రేమ్ కుమార్



అగ్రనేత రిపోర్టర్ మల్కాజ్గిరి: ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని బి జె ఆర్ నగర్ లో బాక్స్ డ్రెన్ కు ఆర్ సి సి పైప్ లైన్ 600 ఎం ఎం డ యా పైప్ లైన్ కనెక్షన్ పనులను కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ అధికారులతో కలిసి పరిశీలించడం జరిగింది ఈ కార్యక్రమంలో డీఈ లౌక్యా ఏఈ శ్రీకాంత్,వర్క్ ఇన్స్పెక్టర్ రజినీకాంత్, వాజిద్ రూప్పిని, లక్ష్మణ్ పండు భాస్కర్, తదితరులు పాల్గొన్నారు

# విజ్ఞాన్ జ్యోతి పాఠశాలలో ఘనంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి.

**గురువులందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు.**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ సెప్టెంబర్ 5: జహీరాబాద్ నియోజకవర్గ పరిధిలోని ఝరాసంగం మండల కేంద్రంలో గల విజ్ఞాన్ జ్యోతి పాఠశాలలో గురువారం డాక్టర్ సర్వేపల్లి రాధా కృష్ణన్ జయంతిని పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులచే స్వయంపాలన దినోత్సవం నిర్వహించబడింది. విద్యార్థులు ఉపాధ్యాయులుగా తమ పాత్రను పోషించి వివిధ సబ్జెక్టులను బోధించారు. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండంట్ బొగ్గుల నాగన్న విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతు ఉపాధ్యాయ వృత్తి అతి పవిత్రమైనదని, భావి భారత జాతి నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమైనది అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులు తమ ఉపాధ్యాయులందరినీ ఘనంగా సత్కరించి వారి ఆశీర్వాదాలు పొందారు. అదేవిధంగా విద్యార్థులు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి నిర్వహణ అతి కఠినమైనది అని, ఎంతో ఆదర్శవంతమైనదని విద్యార్థులు ఉపాధ్యాయుల వృత్తి పట్ల తమ అభిప్రాయాన్ని వెల్లబుచ్చారు. ఈ



కార్యక్రమంలో విద్యార్థులు వివిధ సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ఉపాధ్యాయులను ఆనందపరిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్వేతా, ఉపాధ్యాయులు మల్లయ్య, బి. సాయికుమార్, బి. శ్రావణి, బి. ఈశ్వరమ్మా, స్రవంతి, నాగ జ్యోతి, రోజా, జి. లక్ష్మి, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు

# రైతులను 15 రోజులుగా ఎస్బిఐ బ్యాంకు చుట్టూ తిప్పించుకుంటున్న బ్యాంకు సిబ్బంది.




**బ్యాంకు సిబ్బంది నిర్లక్ష్యంతో ఎండలో పడిగాపులు కాస్తున్న రైతులు, వృద్ధులు**

తూప్రాన్ అగ్రనేత న్యూస్ ప్రతినిధి నవీన్ : సకాలంలో పంట రుణాలను రైతులకు అందించి చేదోడు వాదోడుగా నిలుద్దాం అనుకున్న తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వా నిర్ణయాన్ని ఎస్బిఐ బ్యాంక్ అధికారులు తుంగలో తొక్కుతున్నారు. గత 15 రోజులుగా పంట రుణాల కోసం బ్యాంకు చుట్టూ తిరుగుతున్న పట్టించుకోని ఘటన మెదక్ జిల్లా తూప్రాన్ లో చోటుచేసుకుంది. స్థానిక ఎస్బిఐ బ్యాంకు ముందు సుమారు 200 మంది రైతులు 15 రోజులుగా బ్యాంకు చుట్టూ తిరుగుతున్న సర్వర్ పనిచేయడం లేదంటూ బ్యాంకు సిబ్బంది కనీసం బ్యాంకులోకి రానివ్వకుండా గేటుకు తాళం వేసుకున్న ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దీంతో రైతులు బ్యాంకు సిబ్బందితో వాగ్వాదానికి దిగారు. ఉదయం 6 గంటల నుండి బ్యాంకు ముందు పడిగాపులు కాస్తున్న కనీసం తమను బ్యాంకులో అనుమతించకుండా రోడ్డుపైనే ఎండలో ఉంచి తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెన్షన్ తీసుకోవడానికి వృద్ధులు ఐదు రోజుల నుంచి తిరుగుతున్న నిత్యం ఎండలు పడిగాపులు కాస్తూ వెళ్ళిపోతున్న వైనం బ్యాంకు సిబ్బంది తమపై గురుసగా మాట్లాడుతున్నారని వాపోయారు ఇప్పటికైనా స్థానిక అధికారులు రాజకీయ నాయకులు స్పందించి తమ సమస్యకు పరిష్కారం చూపాలని రైతులు వేడుకుంటున్నారు.

# కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్రల్ని తిప్పి కొట్టాలని బి కే ఎం యు అధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా

సదాశివపేట అగ్రనేత న్యూస్ : సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణం కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు పన్నుతోందని కేంద్రం కుట్రని తిప్పి కొట్టాలని భారతీయ కేర్ మజ్దూర్ యూనియన్ బి కే ఎం యు ఆధ్వర్యంలో సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది ధర్నా అనంతరం డిఆర్ఓ రజిని గారికి మెమొరాండం సమర్పించడం జరిగింది ఈ సందర్భంగా బి కే ఎం యు జిల్లా అధ్యక్ష కార్యదర్శిలు పి .వినోద తాజుద్దీన్ లు సంయుక్తంగా మాట్లాడుతూ ఎప్పుడైతే కేంద్రంలో భారతీయ జనతా పార్టీ అధికారం చేపట్టిందో అప్పటినుండి జాతీయ ఉపాధి పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్రలో భాగంగా ప్రతి సంవత్సరం కేటాయించే బడ్జెట్ను తగ్గిస్తుంది. మరో పక్క పని దశాదిశను పూర్తిగా మార్చేసింది. ఉపాధి హామీ కూలిలకు రెండు పూటలు ఫోటోలు దిగే పద్ధతి లేకుండా మోడీ వచ్చిన తర్వాత కొత్త పద్ధతి తెచ్చారు. కేంద్రం కుట్రని రైతు కార్మిక సంఘాలు ఏకమై తిప్పికొట్టలి. సదాశివ7పేట లో పురి గుడిసెలు వేసుకుని ఉన్నా వారికి పట్టాలు పంపిణీ చేయలి . అలాగే 50 సంవత్సరాలు నిండిన ఉపాధి కూలీకి నెలకు 5000 పెన్షన్ మంజూరు చేయాలి. గృహలక్ష్మి పథకం కింద అనులైన వ్యవసాయ కూలీలకు గృహ నిర్మాణానికి 6.లక్షలరూపాయమంజూరుచేయాలి ఇల్లు లేని వ్యవసాయ కూలీలకు



ఇళ్లస్థలాలు మంజూరి చేయాలి కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో ముస్తఫా. పాండు. యాకూబ్ అలి. చిరంజీవి. మహబూబ్ అలీ . పాషా పూలమ్మ శంకరమ్మ. లక్ష్మి .రాధా .వహీదా .జ్యోతి. దేవి బాయ్ అనసూజ తదితరులు పాల్గొన్నారు

# ప్రజలు సొంత వ్యాపారాల వైపు మొగ్గు చూపాలి

**బి ఆర్ టి యూ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు సంబు ప్రభాకర్**

మేడ్చల్ అగ్రనేత న్యూస్:ప్రజలు సొంత వ్యాపారాల వైపు మొగ్గు



చూపాలని బి ఆర్ టి యూ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు సంబు ప్రభాకర్ అన్నారు. మేడ్చల్ పట్టణంలోని కె ఎల్ ఆర్ వెంచర్ లో న్యూ స్టైల్ జోన్ కటింగ్ షాప్ ను బి ఆర్ టి యూ సంబు ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరో వస్తారు తమకు ఉద్యోగాలు ఇస్తారని వేచి చూస్తూ సమయం వృదా చేయకుండా ప్రజలు తమ సొంత వ్యాపారాలు నిర్మించి పలువురికి ఉద్యోగాలు కల్పించేలా ఎదగాలన్నారు. న్యూ స్టైల్ జోన్ కటింగ్ షాప్ యజమాని బి.దేవేంద్ర తన సొంతంగా ఏర్పాటు చేసుకున్న కటింగ్ షాపును ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. కష్టమర్లను ఆకట్టుకునేలా ఈ కటింగ్ షాప్ నిర్వహించాలని యజమాని దేవేంద్రకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వ్నాలు వెంకట్, రాజేష్, వాసుదేవరాజు, తదితరులు పాల్గొన్నారు..

# పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం సంబరాలు

సంగారెడ్డి అగ్రనేత న్యూస్ ప్రతినిధి పి మాణిక్యం: సంగారెడ్డి



మండల కేంద్రమైన ఘల్పూర్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సర్దార్ భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధుసూదన్, నారాయణ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులందరికీ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మధుసూదన్ మాట్లాడుతూ. చిన్న పాఠశాలల నుంచి విద్యా బోధన ముందుకెళ్తుందని ఆయన తెలిపారు, పెద్ద ఉద్యోగం చేసిన చిన్న పాఠశాల నుంచి చదువుకొని పెద్ద ఉద్యోగానికి వెళ్లాలని ఆయన తెలిపారు, గురువు లేనిది విద్య లేనిది ఎవరు కూడా ఐఏఎస్ గాని ఐపిఎస్ గాని కావాలంటే విద్య తోటి మాత్రమే సాధ్యమవుతుందని మధుసూదన్ ప్రతి విద్యార్థి మంచిగా చదువుకొని ముందు ముందు మంచి చదువులను చదివి మంచి పొజిషణమే ఉన్నటువంటి ఉద్యోగాల్లో చేరాలని ఉపాధ్యాయులు కోరారు. అనంతరం పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు అందరికీ ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కాలువ నిర్మాణం పనులు నాణ్యత ప్రమాణలతో పూర్తి చేయాలి ఎమ్మెల్యే



కూకట్ పల్లి సెప్టెంబర్ 05 (అగ్రనేత ) కూకట్ పల్లి మున్సిపల్ ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఉష ముళ్ళపూడి రోడ్డు లోని ఇండియన్ బ్యాంక్ నుండి ఎల్లమ్మ చెరువు అలుగు నిర్మాణ పనులని కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్ తో కలిసి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా త్వరితగతిన వరద నీటి కాల్వ నిర్మాణం పనులు పూర్తి చేయాలని,వర్షాకాలంను దృష్టిలో పెట్టుకొని పనులు వేగవంతం చేయాలని , వరద నీటి కాల్వ నిర్మాణం పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని ,నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని,అవసరమగు చర్యలు, జాగ్రత్తలు తీసుకోవాలని , పనులలో జాప్యం లేకుండా పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, త్వరలోనే అందుబాటులో కి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు ఈ ఈ గోవర్ధన్ గౌడ్, ఏ ఈ శ్రావణి, వర్క్ ఇన్స్పెక్టర్ రవి , జలమండలి అధికారులు డీజీఎమ్ నాగప్రియ , మేనేజర్ ప్రశాంతి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, శివరాజ్ గౌడ్, జిల్లా గణేష్, కాశినాథ్ యాదవ్, గుడ్ల శ్రీనివాస్, రాజిరెడ్డి, విష్ణు, అర్జున్, ఇంతియాజ్, ధనుంజయ్, మదన్ కుమార్, శ్రీకాంత్, లక్ష్మణ్ కుమార్, సిధార్థ, అశోక్ మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# తపస్వి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గ్లోరియస్ హై స్కూల్లో ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకలు

**-ముఖ్యఅతిథిగా కౌన్సిలర్ లిక్కీ శంకర్**

ఆర్మూర్ సెప్టెంబర్ 05 అగ్రనేత ప్రతినిధి లిక్కి సావన్ కుమార్ ఆర్మూర్ : పట్టణంలోని మామిడిపల్లి యందు గ్లోరియస్ హై స్కూల్లో మేనేజ్ బై తపస్వి స్వచ్ఛంద సంస్థ టీచర్స్ డే ను ఘనంగా నిర్వహించారు పాఠశాలలో పిల్లలు సెల్ఫ్ గవర్నమెంట్ నిర్వహించారు పిల్లలే టీచర్లుగా విధులు నిర్వహించారు తరువాత కార్యక్రమంలోతర్వాత కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కౌన్సిలర్ లిక్కీ శంకర్ ముఖ్యఅతిథిగా వచ్చారు వారు టీచర్స్ ని పురస్కరించుకొని పిల్లలకు విద్యాబుద్ధులను, క్రమశిక్షణతో కూడిన విద్యను నేర్పి ఉన్నత శిఖరాలనులక్ష్యంగా ఉపాధ్యాయుడు ఎంతో కష్టపడతాడుఅని పిల్లలకు తెలియజేయడం జరిగింది పాఠశాలలో ఉత్తమ ఉ



పాధ్యాయురాలుగా శారద ని శాలువతో సత్కరించారు ఈ కార్యక్రమంలో తపస్వి స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ పద్మావతి స్పోర్ట్స్ చైర్మన్ గంగాధర్ సెక్రెటరీ దిలీప్ డైరెక్టర్ శ్రీనివాస్ మరియు పీఈటి.ప్రదీప్ మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

# ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డు అందుకున్న సోది ఆది విష్ణు దొర

**రంపచోడవరం అగ్రనేత న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం పరిధిలోని ఏ హెచ్ ఎస్ ముసిరిమిల్లి బాలుర పా-








రశాలలో గణిత శాస్త్రం బోధిస్తున్న సోదే ఆది విష్ణు దొర కి ఈ యేటి ఉత్తమ ఉపాధ్యాయుడు పురస్కారాన్ని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ గురువారం అందజేశారు. ఈ మేరకు ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు చెందిన వివిధ సబ్జెక్టు వారీగా ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేశారు ఈ మేరకు గత కొన్ని సంవత్సరాలుగా విద్యార్థులకు పాఠశాలకు సేవలు నిర్వహిస్తున్న అసోదె ఆది విష్ణు ఎదురయ్యకి ఈ ఉత్తమ ఉపాధ్యాయుడు పురస్కారానికి ఎంపికయ్యారు ఈ మేరకు గురువారం జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ మేరకు అవార్డు గ్రహీతకు మిత్రులు శ్రేయోభిలాషులు ఉపాధ్యాయ సంఘం నాయకులు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాపన్న దొర , గణిత ఉపాధ్యాయులు మిర్తివాడ సంజీవరెడ్డి ఆది విష్ణు దొరకి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు అవార్డు గ్రహీతకు బంధువు మరియు ఆత్మీయ మిత్రులు ఎన్ వి ఎస్ ఎస్ సత్యనారాయణ అభినందన తెలియజేస్తూ మరిన్ని అవార్డులు ఇలాంటివి అందుకోవాలని అభినందించారు. అంతేకాకుండా అగ్రనేత మేనేజింగ్ డైరెక్టర్ ఎం స్వామిదాస్ అవార్డు గ్రహీతకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# సంగారెడ్డి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార ప్రధాన ఉత్సవంలో కలెక్టర్ వల్లూరు క్రాంతి.

సంగారెడ్డి అగ్రనేత న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం: సంగారెడ్డి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార ప్రధాన ఉత్సవంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆడిటోరియంలో సన్మాన కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఉపాధ్యాయులందరూ . జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో పురస్కార అవార్డులను ఇవ్వడం జరిగినది. పురస్కారాలకు ముఖ్య అతిథిగా, జిల్లా కలెక్టర్ అలాగే మెదక్ ఎంపీ రఘునందన్ రావు నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి, జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అడిషనల్ కలెక్టర్ మాధురి. చంద్రశేఖర్ హాజరయ్యారు. కలెక్టర్ వల్లూరు క్రాంతి మాట్లాడుతూ. విద్యా బోధన అనేది అది ఉపాధ్యాయుల తోటే సాధ్యమని ఆమె తెలిపారు. గురువుంటేనే విద్య విద్య లేనిది గురువు కాదని గురువుల తో పాటు విద్యను అభ్యసించినట్లయితే వారు పైకి పైయతులకు చదువులతో పాటు పైయతలకు వెళ్తారని ఆమె తెలిపారు. అలాగే ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ, పిల్లలకు చదువు చెప్పేటటువంటి ఉపాధ్యాయులకు మరియు పిల్లలను అమర్చడంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర అని ఆయన తెలిపారు. ఉపాధ్యాయులు లేకపోతే పిల్లలకు చదువు రాదు ఒకరు వెనకబడిన ఒకరు ముందుండిన అందరికీ సమానంగా చదువు చెప్పే బాధ్యత ఉపాధ్యాయులది. ఎంత దూరం పోయినా ఎంత ఎత్తుకు ఎదిగినా ఉపాధ్యాయుని విద్యతోటే గాని ఉపాధ్యాయుడు లేనిది మనిషి జీవితంలో పైకి రాదని ఆయన తెలిపారు. ఉపాధ్యాయుడు చెప్పిన పాఠాలను విని విద్యార్థులు పైకెదిగి ఐఏఎస్లు గాని ఐపిఎస్ లు గాని రాజకీయ నాయకులు గాని ఎవరికి తోచిన సందర్భంగా వారి వారి ఊహగానాలను బట్టి అక్కడ స్థిరపడి ఉంటారని ఆయన తెలిపారు. ప్రతి ఒక టీచర్ ఏ పల్లెటూరికేసిన విద్యార్థులను ఉత్తములుగా దిద్దే బాధ్యత వారిపై ఉంటుందని ఆయన తెలిపారు. చింతా ప్రభాకర్ గారు మాట్లాడుతూ సంగారెడ్డి ఎమ్మెల్యే, విద్యార్థి దశ నుంచి ఉ










పాధ్యాయులకు ఉపాధ్యాయులు విద్యార్థులకు మంచి బోధన చేసినట్లయితే వారు ఏది ఏది జిల్లాస్థాయి ఆఫీసర్గా అవుతారని తెలిపారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉదాహరణగా తీసుకొని ఉత్తమ పురస్కారాన్ని తీసుకున్నటువంటి సర్వేపల్లి రాధాకృష్ణన్ కష్టపడి ఉపాధ్యాయ వృత్తికి న్యాయం చేశారని ఆయన తెలిపారు. మీరు కూడా ఎప్పుడు ఉపాధ్యాయ వృత్తికి న్యాయం చేయాలని ఇలాంటి సందర్భాల్లో నైనా నేను వేరే ట్రాన్స్ఫర్ చేస్తే పోను అని సమస్య లేకుండా ఉండాలని ఆయన తెలిపారు. అన్ని ఊదాల కెల్లా ఉపాధ్యాయ వృత్తి పెద్దదని ఆయన తెలిపారు ఉపాధ్యాయుడు చెప్తేనే కలెక్టర్ అవుతాడు ఒక మేధావి అవుతాడు ఒక పొలిటిషన్ అవుతాడు ఒక ఇంజనీర్ అవుతాడు, ఉపాధ్యాయుడు లేని చెప్పంది ఏ విద్యార్థి కూడా ఏమీ కాలేదు కాబట్టి ఉపాధ్యాయులపై నమ్మకంతో విద్యార్థులు పై చదువులకు ఎదగాలని ఆయన తెలిపారు.

# ఘనంగా జరిగిన ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకలు



నర్సాపూర్, అగ్రనేత:సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదిన సందర్భంగా గురువారం జడ్పీహెచ్ఎస్ బాయ్స్ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా జరుపుకోవడం జరిగింది. విద్యార్థినీ విద్యార్థులు అందరూ ఉపాధ్యాయులను శాలువతో సత్కరించి జ్ఞాపికను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది శ్రేష్ఠమైనది , మహోన్నతమైనది. ఇలాంటి వృత్తిని చేపట్టినందుకు గర్వపడుతున్నాం. ప్రభుత్వ పాఠశాలలో బడుగు బలహీన వర్గాల, మైనార్టీ, పేద విద్యార్థులు చదువుకుంటారు, వారు ఉపాధ్యాయులను స్ఫూర్తిగా తీసుకొని కష్టపడి చదివి ఉన్నతగా ఎదిగి అటు కుటుంబానికి ఆర్థికంగా బలోపేతం చేయాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వీరేశం, వెంకట్ రెడ్డి, సౌమ్యా నాయక్, బాలకిషన్, శ్రీనివాస్, శ్రీకాంత్ గౌడ్, రమేష్, రాజు, సుచరిత ,పుష్పలత, సునీత, ఇందిరా, హేమలత మొదలైన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8,S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.co